# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12శుక్రవారం 13 డిసెంబర్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


# మంత్రివర్గ విస్తరణపై
## తుది నిర్ణయం వారిదే



ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి.. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సందర్భంగా మరోసారి తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చింది. తాజాగా ఈ విషయంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు.మంత్రివర్గ విస్తరణపై చర్చలు జరుగుతున్నాయని, కానీ ఆ విషయంలో తుది నిర్ణయం తమ చేతుల్లో లేదని అన్నారు. తెలంగాణలో ప్రజా పాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారని తామూ అనుకోవట్లేదని అన్నారు."ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత సహజం. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదు. ఎవరు చెరువులను ఆక్రమించినా వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుంది" అని తెలిపారు. మంత్రి వర్గ విస్తరణపై పార్టీ అధిష్ఠానందేనని స్పష్టం చేశారు. ఎవరికి మంత్రి పదవి ఇవ్వాలి, ఎవరికి ఎటువంటి పనులు అప్పగించాలన్న అన్ని అంశాలు అధిష్ఠానమే చూసుకుంటుందని వివరించారు.

# 600 వజ్రాలతో కూడిన కిరీటం విరాళంగా..



ప్రజా గొంతుక డెస్క్ మతసామరస్యానికి ప్రతీకగా ఓ ముస్లిం కళాకారుడు తన భక్తిని చాటుకున్నాడు. తమిళనాడులోని తిరుచ్చిలో ఉన్న ప్రఖ్యాత శ్రీరంగం రంగనాథర్ ఆలయానికి 600 వజ్రాలతో ప్రత్యేకంగా తయారు చేయించిన కిరీటాన్ని బహుమతిగా ఇచ్చారు.అయితే, ముస్లిం అయిన జహీర్ హుస్సేన్.. భరతనాట్య కళాకారుడు. తన ప్రదర్శనల ద్వారా వచ్చిన మొత్తాన్ని కొద్దికొద్దిగా దాచి పెట్టి.. ఈ కిరీటాన్ని తయారు చేయించారు. బుధవారం నాడు ఆలయ ప్రధాన అర్చకుడు సుందర్ భట్టర్‌కు ఈ విరాళాన్ని అందించారు. ముస్లిం భరతనాట్య కళాకారుడు జహీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. తనకు ముస్లిం, హిందూ, క్రిస్టియన్ అనే తేడా లేదని చెప్పుకొచ్చారు. ఈ కిరీటాన్ని గోపాల్ దాస్ అనే కళాకారుడు తయారు చేసినట్లు పేర్కొన్నాడు. దీన్ని రూపొందించేందుకు దాదాపు 8 సంవత్సరాల సమయం పట్టినట్లు వెల్లడించారు. 3,169 క్యారెట్ల బరువున్న ఒకే రూబీ రాయితో ఈ కిరీటాన్ని తయారు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ప్రపంచంలోనే ఈ రకమైన మొదటి కిరీటం ఇది అని జాహీర్ హుస్సేన్ చెప్పుకొచ్చారు.

# రాజ్యసభకి చిరంజీవి ఎంపిక ఖరారు?



ప్రజా గొంతుక డెస్క్ మేగాస్టార్ చిరంజీవికి ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పని లేదు.నాలుగు దశాబ్దాల నుంచి సినిమా రంగంలో రాణిస్తూ కొన్ని లక్షల మంది అభిమానులు గుండెల్లో చిర స్థాయిగా కొలువు తీరి ఉన్నాడు.అభిమానుల కోరిక మేరకు రాజకీయాల్లోకి కూడా వచ్చిన చిరు ప్రజారాజ్యం అనే పొలిటికల్ పార్టీని స్థాపించి 2009 ఎన్నికల్లో పోటీ చేయడం జరిగింది.ఇప్పుడు చిరంజీవిని రాజ్య సభకి పంపించే యోచనలో మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి.రాష్ట్రపతి కోటాలో జులై 14 న ఖాళీ అయిన నాలుగు రాజ్య సభ స్థానాలని జనవరి 14 లోపు భర్తీ చెయ్యాల్సిఉంది.ఇప్పుడు ఇందులోని ఒక స్థానానికి చిరంజీవి పేరుని కేంద్రం పరిశీలిస్తుందనే ప్రచారం జోరుగా జరుగుతుంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బిజెపీతో పొత్తులో ఉండటమే కాకుండా ఆ పార్టీ గెలుపుకోసం వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలకి కూడా ప్రచారం చేస్తూ ఉండటంతో పవన్ సేవలకి కృతజ్ఞతగా చిరుకి అవకాశం ఇవ్వాలనేది బిజెపీ భావన.మరి చిరు రాజ్యసభ కి సముఖత వ్యక్తం చేస్తాడో లేదో చూడాలి. చిరు ప్రస్తుతం విశ్వంభర మూవీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. చిరు సోదరుడు నాగబాబుకూడా ఏపీ గవర్నమెంట్ లో త్వరలోనే మినిస్టర్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న విషయం తెలిసిందే.



# లగచర్ల రైతుకు బేడీలు
## - అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్..!

ప్రజా గొంతుక డెస్క్ సంగారెడ్డి జిల్లా జైల్లో ఉన్న లగచర్ల రైతుకు బేడీలు వేయటం చర్చనీయాంశంగా మారింది. హీర్యా నాయక్ అనే రైతును చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకొచ్చారు..లగచర్ల రైతుకు బేడీలు వేసిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై అధికారుల నుంచి ఆరా తీశారు. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారు.

# మోదీ ప్రభుత్వం సంచలనం..

ప్రజా గొంతుక డెస్క్ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే తన కలను ఎన్డీయే సర్కార్ సాకారం చేసుకోనుంది.మేరకు జమిలి ఎన్నికలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్ర తెలపడంతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఒక దేశం- ఒక ఎన్నిక బిల్లుకు ఆమోద ముద్ర తెలిపింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను పూర్తిగా ఆమోదం తెలపడం విశేషం.ఆమోదం పొందడంతో ఒక దేశం- ఒక ఎన్నికకు సంబంధించిన బిల్లు ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దేశంలో వేరువేరుగా ఎన్నికలు నిర్వహించడంతో దేశ ప్రగతికి ఆటంకం ఏర్పడుతోందని బీజేపీ వాదిస్తోంది. జమిలి ఎన్నికలకు సంబంధించి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీని 2 సెప్టెంబర్ 2023న ఏర్పాటుచేశారు. 191 రోజుల కసరత్తు అనంతరం ఆ కమిటీ 18,626 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించిన నివేదికలో రామ్‌నాథ్ కోవింద్ కమిటీ రెండు కీలక ప్రతిపాదనలు చేసింది. జమిలి ఎన్నికలు రెండు దశల్లో చేయాలని ప్రతిపాదించింది. తొలి దశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి చేయాలని ప్రతిపాదించగా.. తర్వాత 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలు దేశవ్యాప్తంగా ఒకేరోజు జరపాలని సూచించింది.






# అనర్హుల నుంచి పెన్షన్ రికవరీ

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్లో పెన్షన్ అణుబాంబు పేలేలా కనిపిస్తోంది. ప్రభుత్వం పెన్షన్ విషయంలో చాలా సీరియస్‌గా ఉంది. అనర్హులను పెన్షనర్ల జాబితా నుంచి తొలగించడమే కాదు..వారికి ఇచ్చిన పెన్షన్ డబ్బులను కూడా వెనక్కి తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.ఏపీలో చాలా మంది అనర్హులు పెన్షన్ తీసుకుంటున్నారన్న చంద్రబాబు.. ఇందుకోసం బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చారనీ, ఇలాంటి సర్టిఫికెట్లతో పెన్షనర్లుగా జాబితాలో చేరి, అక్రమంగా పెన్షన్ మనీ పొందుతున్నారని అన్నారు. ఇలాంటి వాళ్లందరి దగ్గరా పెన్షన్ మనీని రికవరీ చెయ్యాలని అధికారులకు చెప్పారు.

# భారత రాజ్యాంగాన్ని చింపిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి




ప్రజా గొంతుక డిసెంబర్ 12 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మహారాష్ట్రలోని ఫర్భాని లో ఒక వ్యక్తి అంబేద్కర్ విగ్రహం ముందు భారత రాజ్యాంగాన్ని చించి వేయడం వల్ల దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కు పూలమాలలు వేసి బహుజన వాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏకుల రాజారావు మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... మహారాష్ట్ర పర్భానీలో మరాటి వర్గానికి చెందిన సోపన్ దత్త రావు అనే వ్యక్తి అంబేద్కర్ ముందు ఉన్నటువంటి రాజ్యాంగాన్ని చించడం ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలన అవమానపరిచినట్లేనని ముక్తకంఠంతో ఖండిస్తున్నాం. మరల ఇలాంటి దుచ్చర్లు పునరావృతమైతే దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దోషిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లేటి భాస్కరాచారి, అంకం చంద్రమౌళి,కురెళ్ళ కృష్ణ చారి,ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు,మాకం చంద్రమౌళి, పున్న వెంకటేశ్వర్లు, మేదర సంఘం రెడ్డి కోటేశ్వరరావు, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు సిరం దాసు వెంకటేశ్వర్లు కానుగుల మోహన్, తాపీ సంఘం అధ్యక్షులు రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ కి కేటీఆర్ లేఖ రాయడం హాస్యాస్పదం

### టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర పరిస్థితులపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారికి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాయడం హాస్యాస్పదమని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఎద్దేవా చేశారు.గత పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది చాలక నేడు కేటీఆర్ రాహుల్ గాంధీ గారికి లేఖ రాయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుతూ ఆత్మ గౌరవాన్ని దశ దిశల చాటుతున్న క్రమాన్ని తట్టుకోలేక కేటీఆర్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు పథకాలు అందిస్తుంటే కేటీఆర్ అసూయ పడుతున్నారన్నారు కులగననకు టిఆర్ఎస్ పార్టీ అనుకూలమా వ్యతిరేకమా చెప్పాలని వెంకట రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు కేటీఆర్ లేఖ రాయల్సింది.రాహుల్ గాంధీ కాదని ప్రతిపక్ష హోదా మరిచి అసెంబ్లీకి రాక ఫామ్ హౌస్ కె పరిమితమైన తన తండ్రి కెసిఆర్ కు లేఖ రాస్తే బాగుండేదని కేటీఆర్ కు ఉచిత సలహా ఇచ్చారు.

# సిఎం కప్ -2024 మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడిపల్లిలో డా,ముస్కు మధుసూదన్ రెడ్డి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలోసీఎం కప్ -2024 మండల స్థాయి క్రీడోత్సవాల కార్యక్రమాలు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు.వారు మాట్లాడుతూ. విద్యార్థి దశ నుండి క్రీడల్లో పాల్గొనడం తోటి విద్యార్థులకు మంచి నైపుణ్యతతో పాటు ఆరోగ్యం కుదుటపడనికి క్రీడోత్సవాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు క్రీడోత్సవాలలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కప్పు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. మున్సిపల్ మరియు మండల పరిధిలోని విద్యార్థులు అందరూ మండల స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో గెలుపొంది మీరు మీ సత్తా చాటాలని అన్నారు. విద్యార్థులకు భోజన సౌకర్యం మరియు జిల్లాస్థాయిలోకి వెళ్లడానికి బస్సు సౌకర్యం చైర్మన్ కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కె.నరసింహా రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి,ఎంఈఓ గురువా రావ్,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్స్ బండమీద మల్లేష్, ఆలె నాగరాజు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 49వ వార్షిక శ్రీ మద్భగవద్గీత జయంతి జ్ఞాన యజ్ఞం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మండలంలోని కోయలగూడెం గ్రామంలో గీతా జయంతి సందర్భంగా శ్రీకృష్ణ గీతా మందిరంలో 49 వ వార్షిక శ్రీ మద్భగవద్గీతా జయంతి జ్ఞాన యజ్ఞం పద్మ బ్రాహ్మణ పురోహితులచే నిర్వహించబడినది. ఉదయము స్వామివారి అభిషేకము,గణపతి పూజ శ్రీకృష్ణ పూజా కార్యక్రమము నిర్వహించబడినది. 10 గంటలకు నగర సంకీర్తన ద్వజారోహణము శ్రీ భగవద్గీత జ్ఞాన యజ్ఞం మహా మంగళ హారతి తీర్థప్రసాదము వినియోగం ,భజన కార్యక్రమములు అత్యంత వైభవముగా నిర్వహించబడినాయి. ఇట్టి కార్యక్రమము లకు కమిటీ అధ్యక్షులు గడ్డం యాదగిరి ఉపాధ్యక్షులు జేల్ల శ్రీశైలం ప్రధాన కార్యదర్శి పొట్ట బత్తిని పురుషోత్తం,ఆల్మస్ పేట రామకృష్ణ,సుదర్శన్ ,బాల నరసింహ, కృష్ణ ,శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణ్ మూర్తి ,రాఘవేంద్ర, గడ్డం నరసింహా , జెల్ల ఈశ్వరమ్మ, గడ్డం జయశంకర్,రమాశంకర్, బాలరత్నం గ్రామ ప్రజలు మహిళలు భక్తులు ఆహ్వానిత పెద్దలు పుర ప్రముఖులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారని శ్రీకృష్ణ గీతా మందిర కమిటీ ప్రధాన కార్యదర్శి పొట్టబత్తిని పురుషోత్తం తెలియజేశారు.

# సీఎం కప్ ఆటల పోటీలలో జిల్లా స్థాయికి గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవాల్లో భాగంగా "సీఎం కప్ " మండల స్థాయి పోటీలలో చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక కాబడినారు . బాలుర కబడ్డీ విభాగంలో కె జయచంద్ర 9 వ తరగతి, బాలిక విభాగం కబడ్డీలో కె కీర్తన ప్రియ, జి ప్రశాంతి 9వ తరగతి జి సహస్ర 8వ తరగతి, ఖో ఖో బాలుర భాగంలో వి అజయ్, ఆర్ అక్షిత్ కుమార్, సీఎచ్ శివమణి, పి సంజు 9వ తరగతి, ఖో ఖో బాలికల విభాగంలో పి అక్షర 9వ తరగతి, బి భవిష్య,వి వర్షిత 8వ తరగతి విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడలకు ఎంపిక కాబడినరని నిర్వాహకులు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వి అనిల్ ని పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మరియు పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మీ అభినందించి బహుమతులు అందజేశారు.

# జైలులో లగచర్ల రైతుకు గుండెనొప్పి

## మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- లగచర్ల ఘటనలో జైలు పాలైన మంత్రి రైతు హీర్యానాయక్ కు గుండె పోటు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. లగచర్ల ఘటనలో అరెస్టైన రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. నెల రోజులుగా 40 మంది జైలులో మగ్గుతున్నారని తెలిపారు. జైలులో ఉన్న రైతుకు నిన్న గుండె నొప్పి వచ్చిందని, కానీ పోలీసులు ఆ విషయాన్ని బయటకు రాకుండా చేస్తున్నారని అయన మండిపడ్డారు.రైతు హీర్యానాయక్‌కు గుండె పోటు వచ్చినట్లు ఆయన కుటుంబసభ్యులకు కూడా తెలియజేయలేదని వ్యాఖ్యానించారు. గుండెనొప్పి వచ్చిన వ్యక్తికి బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకురావడం దారుణమని మండిపడ్డారు. లగచర్ల ఘటనలో రైతులతో పాటు పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. తనపై ఎలాంటి దాడి జరగలేదని స్వయంగా కలెక్టర్‌నే చెప్పారని, తమ నిరసనను రైతులు గట్టిగా వినిపించారని అయన తెలిపారు. నెల క్రితం ప్రభుత్వంపై లగచర్ల రైతులు తిరగబడ్డారని గుర్తు చేశారు. రారాజు, చక్రవర్తిలా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విమర్శించారు.

# రాజ్యాంగం సభకు రావాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఆహ్వానం



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12 ( ప్రజా గొంతుక )

భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని జనవరి 06 సోమవారం జరుగుతున్న భారత రాజ్యాంగ సభకు రావాలని ఆహ్వానించడంలో భాగంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ఆహ్వానం. ఈ కార్యక్రమంలో డాక్టర్ అవిజే జేమ్స్, బూదాల అమర్ బాబు, సామ్రాట్, జీజే రత్నం కార్యనిర్వాహకులు మంచింటి అంజన్న లు కలిసి రాజ్యాంగ సభకు తప్పకుండా రావాలని కోరగా బక్కి వెంకటయ్య సానుకూలం వ్యక్తపరిచి హాజరావుతానని తెలియజేసారు.

# అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలి

-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



కూకట్ పల్లి డిసెంబర్ 12 ( ప్రజా గొంతుక )కూకట్పల్లి నియోజవర్గం బాలానగర్, కూకట్పల్లి మండల నుండి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ (ఇందిరాపార్క్) ధర్నా కు కదిలిన కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు లోని హస్మత్ పేట,ఎర్రగడ్డ, మూసాపేట, పర్వతినగర్, హైదరాబాద్ సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ లు ఇందిరాపార్క్ వెళ్లారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్తో పాటు యూనియన్ నాయకురాలు వసంత లక్ష్మి లు పాల్గొని వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ టీచర్స్ కీ 18000, హెల్పర్స్ లకు 12000 వెంటనే ఇవ్వాలని 11నెలల పెడింగ్ అద్దెల కిరాయిలు కూరగాయల బిల్లు వెంటనే ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు. అధికారుల వేదింపులు రోజు రోజు ఎక్కువ అవుతున్నాయి అని అన్నారు మానసిక ఒత్తిడి తో ఇప్పటికే ఒక్కరు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ల సమస్యలను పరిష్కరించాలని లేకుంటే అసెంబ్లీ ముట్టడి ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వసంత లక్ష్మి, సారిక, శ్వేతా,రజిత, హేమాల, రమ, ఉమ, సంగీత, శశికళ, శారదా, పద్మ,షాలిని, కృప రాణి,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని ఆక్రమణ దారుల నుండి కాపాడండి

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



మండలంలోని యశ్వంతపురం గ్రామంలో ఓ సర్వే నెంబర్ లో ఉన్న వక్ఫ్ బోర్డు స్థలాన్ని ఆక్రమణ దారుల నుండి కాపాడి తమకు న్యాయం చేయాలని కీర్తిశేషులు బాసూమియా కుమారులు మహమ్మద్ ముక్రం పాషా,మహమ్మద్ అల్లావుద్దీన్ లు జనగామ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు స్థలానికి ముతవాలిగా తమ తండ్రి మహమ్మద్ బాసు మియా ఉండగా వారు గత నాలుగు సంవత్సరాల క్రితం చనిపోయారని,తదనంతరం తాము కొనసాగవలసిన అవసరం ఉండగా,వృత్తి రీత్యా జనగామలో నివాసం ఉన్నామన్నారు.ఇదే అదునుగా భావించిన ఓ మైనారిటీ నాయకుడు తన పదవిని అడ్డం పెట్టుకొని అడ్డదారుల్లో వెళ్లి నేనే వారసుడు అని చెప్పి అధికారులను తప్పుదోవ పట్టించి వక్ బోర్డులో ముతవలిగా పేరును నమోదు చేయించుకున్నాడన్నారు.ఈ విషయం ఆలస్యంగా తెలిసిందని దీనిపై కలెక్టర్ జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరగాకలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చేస్తానని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ టిఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్,యశ్వంతపూర్ ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చతిస్గడ్ లో భారీ ఎన్కౌంటర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చత్తీస్ ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ దండకారణ్యంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12మంది మావోయిస్టులు మృతిచెందినట్లు తెలిసింది. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మోస్ట్ వాంటెడ్ మవోయిస్ట్ అయిన హిడ్మా స్వగ్రామానికి శుక్రవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్న నేపథ్యంలో గత రెండు రోజులుగా భద్రతా బలగాలు,డిఆర్జి, కోబ్రా,సీఆర్పీఎఫ్ బలగాలు అడవులను జల్లెడ పడుతున్నారు.ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున నారాయణపూర్ జిల్లా,అబూజ్ మడ్ దండకారణ్యంలో భద్రతా బలగాలకు తారసపడిన మావోయిస్టులు భద్రతా బలగాలపై కాల్పులు జరపడంతో బలగాలు సైతం ఎదురుకాల్పులు జరపడంతో 12మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరుగుతున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు అధికారికంగా తెలియాల్సి ఉంది.

## నూతన 108 వాహనాన్ని ప్రారంభించిన తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్యనారాయణపురం చర్లమండలం తెలంగాణ ప్రజాప్రభుత్వ సహకారంతో ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్యం-వారి సంరక్షణే ధ్యేయంగా జిల్లా వైద్యశాఖావారి చొరవతో చర్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన 108 వాహనాన్ని ఐటీడీఏ పీవో రాహుల్ సమన్వయంతో రిబ్బన్ కట్ చేసి సేవలను ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజాసేవకులు తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలోప్రభుత్వం వైద్యాధికారులు డా?? దివ్యగారు,నగేష్ ఇతర సంబధిత అధికారులు, స్థానిక మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,హాస్పిటల్ సిబ్బంది బాబూరావు,ఉమారాణి,శ్రీదేవి తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు మెంబర్ గా బాసని చంద్రప్రకాష్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబరు 12



హనుమకొండ జిల్లా శాయంపేట మండల మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర మినిమం వెజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్ర ప్రకాష్ 1982లో కాంగ్రెస్ పార్టీలో చేరి, అహర్నిశలు పార్టీ కోసం శ్రమిస్తూ అంచలంచెలుగా ఎదిగారు. 1992 లో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా , 1995 లో శాయంపేట గ్రామ సర్పంచిగా, 2001 లో ఎంపీపీగా, శాయంపేట చేనేత సొసైటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టారు.తన భార్య రమాదేవిని ఎంపీపీగా చేశారు. 2018లో చంద్ర ప్రకాష్ ఎంపీటీసీగా గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా ఎంపిక కాబడ్డారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, చైర్మన్ జనక్ ప్రసాద్ లకు బాసాని చంద్రప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప పదునెట్టంబడి మహా పడిపూజను దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురు స్వామి - కరుణశ్రీ రెడ్డి కుమార్తెలు సాత్వికరెడ్డి, శ్రీజారెడ్డి నిర్వహించారు.ఈ మహా పడిపూజను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి కరకమలములచేత నిర్వహించారు.ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాట్లాడుతూ శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి వారి పదునెట్టాంబడి పూజ నిర్వహిస్తే భక్తులు తెలిసి తెలియక చేసిన తప్పు ఒప్పులను నుండి మానవుడు ఆ స్వామి దయతో విముక్తి పొందుతారు.ఆ తర్వాత దైవ మార్గంలో నడుస్తూ ప్రజల పట్ల ప్రతి జీవి పట్ల ప్రేమానురాగాలు అందిస్తూ మళ్లీ తప్పులు చేయకుండా జీవనం గడపాలని కోరినారు.మహా పడిపూజ చేసిన దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప మాల వలన మనకు ఎన్నో ఆదర్శ భావాలు ఏర్పడతాయి కులాలకు అతీతంగా ప్రతి వ్యక్తిని అయ్యప్పస్వామి అని సంబోధిస్తూ స్వామి అని పిలిచి అయ్యప్పస్వామి నామం శరణమయ్యప్ప అని నామస్మరణ చేస్తూ ఉంటే మన శరీరంలో అదో మధురానుభూతి కలుగుతుందన్నారు.మాల వేసుకున్న ప్రతి అయ్యప్ప భక్తుడు మాల వేసుకున్న సమయంలో చెడు పదిమంది మన మార్గంలో నడిచే విధంగా మనం ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి 18 వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ మరియు గురుస్వాములు తుర్పటి శంకర్ చింతల సాయిలు ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ కుంటల శశికాంత్ బోరెం రాజశేఖర్ రెడ్డి గుత్తికొండ సుధీర్ కుమార్ కిలారి వెంకటరమణ ఉస్కగుల నాగరాజుగౌడ్ బొడ్డు రాజేందర్ రెడ్డి బోరేం దయాకర్ రెడ్డి రామకృష్ణ దేప అనిల్ పల్సం రాజేష్ గౌడ్ పాశం కృష్ణ పాలమకుల అశోక్ దోర్నాల పాండు కదారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



నందిగామ మండల కేంద్రంలో నందిగామ గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మా రెడ్డి, యువనాయకులు మరియు కేశంపేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ ఈదులపల్లి శ్రవణ్ పట్వారి, నందిగామ మండల సీనియర్ నాయకులు పాకనాటి శ్రీపతి రెడ్డి, కారే శేఖర్, సత్యనారాయణ గౌడ్, శరత్ కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.నాయకులు గృహనిర్మాణానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లెల వెంకట్ రెడ్డి కుటుంబానికి సకల సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

## దుమ్ముగూడెం మండల అధ్యక్షులుగా పాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం దుమ్ముగూడెం మండల బహుజన్ సమాజ్ పార్టీ మండల ఇన్చార్జి కొప్పుల నారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశ సందర్భంగా పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులుగా పాయం ప్రసాద్ గారికి నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ అధికారికంగా నియామక పత్రాన్ని అందజేసి మండల అధ్యక్షులుగా నియమించడం జరిగింది.ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ మూల సిద్ధాంతమైన ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అనే దీన్ని ప్రాతిపదికగా చేసుకొని ఐదవ షెడ్యూల్ పరిధిలో ఉన్న భద్రాచలం నియోజకవర్గంలో అధిక జనాభా కలిగిన ఆదివాసులను రాజకీయాలలో జనాభాకు తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు బహుజన సమాజ్ పార్టీ కృషి చేస్తుంది దానిలో భాగంగానే బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడిగా దుమ్ముగూడెం మండలంలోని లచ్చిగూడెం గ్రామానికి చెందిన పాయం ప్రసాద్ ని నియమిస్తున్నామని అన్నారు. పాయం ప్రసాద్ బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తాడని బహుజన కులాలను ఐక్యం చేస్తాడని సమత సమాజ నిర్మాణం కై తోడ్పడుతాడని సామాజిక పరివర్తన ఉద్యమ రథాన్ని ముందుకు లాగుతాడని నమ్మకం ఉందని అన్నారు అంతేకాకుండా 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో భూములు ఘనులు నిధులు జనాభాకు తగినంతగా ఆదివాసులకు అందడం లేదని ఆ దిశగా ప్రభుత్వాలు ప్రయత్నించడం లేదని అందుకని బహుజన సమాజ్ పార్టీ రాజకీయ అధికారంలోకి వచ్చాక ఐదవ షెడ్యూల్లోని అంశాలన్నీ పూర్తిగా అమలుపరుస్తుందని అన్నారు.

## రాజ్యాంగపరమైన హక్కుల కోసం రిలే నిరాహార దీక్ష

ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు అమరేందర్ మహారాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 12



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోతున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల అమరేందర్ మహారాజ్ పిలుపునిచ్చారు.అణగారిన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు మౌలిక వసతులు విద్య, వైద్యం,ఉపాధి,ఇల్లు,భూమి ఐదు గ్యారంటీలను ప్రభుత్వమే అమలు చేయాలని,నిరుపేద ప్రజలకు ప్రభుత్వమే రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించాలనే ప్రధానమైన డిమాండ్లతో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే రిలే నిరాహార దీక్షలను ప్రజలు ప్రజాతంత్ర వాదులు, మేధావులు,ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



## జువ్వాడి కృష్ణారావు ని మర్యాద పూర్వకంగా కలిసిన కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణం లోని జువ్వాడి భవన్ లో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు నీ కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఇటీవల జరిగిన ఆన్లైన్ ఎన్నికల్లో హెూరా హెూరి పోరులో విజయం సాధించి కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు.అనంతరం శాలువాతో సన్మానం చేశారు.

## ఈ నెల 17న హైదరాబాదులో నిర్వహించే దీక్షను విజయవంతం చేయాలి



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియూఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ప్రభుత్వం, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పీఆర్సీ, డి.ఎల బకాయిలు,ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ అన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపస్ ఆధ్వర్యంలో ఈ నెల 17న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ధర్మాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు అయన తెలిపారు. ధర్మాగ్రహ దీక్షకు సంబంధించిన గోడ పత్రికను గురువారం అచ్చంపేటలో ఆవిష్కరించారు. ఈ దీక్షను నాలుగు దశలలో మొదటగా పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో,మండల స్థాయిలో తహసీల్దారులకు వినతి పత్రాలు,జిల్లా స్థాయిలో కలెక్టరేట్ల ముందు ధర్నా, చివరగా హైదరాబాదులో ఈ దీక్షను నిర్వహిస్తున్నామని అయన తెలిపారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగర శ్రీనివాసులు,పెంట్యా నాయక్,జిల్లా నాయకులు అరవింద్ రావు,జగదీశ్వర్, రాంగోపాల్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రమేష్ రాథోడ్,సతీష్ కుమార్,రాజేష్,గోవర్ధన్, చంద్రశేఖర్,భరత్,తిరుపతయ్య, నాయకులు ప్రభాకర్ రెడ్డి,భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీడియా మిత్రులపై దాడిని ఖండిస్తున్న ఎర్రుపాలెం యాక్టివ్ ప్రెస్ క్లబ్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



హైదరాబాదులో సినీ నటుడు మోహన్ బాబు మీడియా మిత్రులపై మైకుతో దాడి చేయడంతో, మీడియా మిత్రులకు తలకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఇటీవల మీడియాపై అనేక ఘటనలు తీవ్ర మనస్థాపాన్ని కలుగజేస్తున్నా ఘటనను ఖండిస్తూ ఎర్రుపాలెం యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది, ఇలాంటివి పదే పదే పునరావతం కాకుండా మీడియా మిత్రులకు ప్రభుత్వం అండగా ఉండాలని ఈ దుర్ఘటన ప్రతి ఒక్కరు ఖండించాలని కోరుకుంటున్నాం కార్యక్రమంలో యాక్టివ్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ కార్యదర్శి మేకలవరయ్య ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు సభ్యులు వేల్పుల మొహంతు బాబు, మరియు సగుర్తి ముత్యాలరావు,తదితరులు పాల్గొన్నారు.

## వైశాఖ పురం గ్రామం లో10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందజేశారు.

ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని వైశాఖపూర్ గ్రామంలో, రవిశంకర్ స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్, జోగులాంబ జిల్లా గారు. తయారుచేసిన, జీవశాస్త్రం బిగ్ బ్యాంకు పుస్తకాలను, జి.ఎస్. ఎం టి మల్లికార్జున్, వైశాఖపూర్ గారు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల వైశాఖపూర్ లో10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు, ఉచితంగా ఇవ్వడం జరిగింది.



# మానవసేవే మా అభిమతం.

జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుక్క డేనియల్ మానవ హక్కులను పరిరక్షిద్దాం.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్. నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఉచితంగా బీదలకు దుప్పట్లు - బెడ్ షీట్లు పంపిణీ.షాద్ నగర్/మన సాక్షి గొంతుక

సాటి మానవులకు సేవ చేయడమే మా సంస్థ అభిమతమని సేవ చేయడంలో కలిగిన సంతృప్తి మరే దాంట్లో కలగదని నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సుక్క డానియల్ అన్నారు.జాతీయ మానవ హక్కుల సేవా దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బీదలకు ఉచితంగా బెడ్ షీట్లు బ్లాంకెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సుమారు 500 మంది బీదలకు దుప్పట్లు, బెడ్ షీట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దోమలగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... సొంత ఖర్చుతో బీదలకు ఇలాంటి సేవలు చేయడం చాలా గొప్ప విషయమని నిర్వాహకులను కొనియాడారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ.. మానవ హక్కులను పరిరక్షించుకుందామని, మానవ హక్కుల ఉల్లంఘనకు ఎవరూ పాటుపడొద్దని, మేము చేసే సమాజ సేవకు అధికారులు, అనధికారులు, రాజకీయ నాయకులు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కాసాల నాగరాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, జనరల్ సెక్రెటరీ జితేందర్ సింగ్ రాణా, రెబక్కా విశాల్, సికింద్రాబాద్ క్లబ్ మేనేజర్ శ్రీకాంతాచారి, మహిళా నాయకురాలు శ్రీమతి సుక్కఆషాడానియల్, శ్రీమతి విశాల్ రెబ్బక, మేడ్చల్ అధ్యక్షులు అక్బరుద్దీన్, సత్యనారాయణ, యూత్ సభ్యులు శ్రీకాంత్, ఆది, తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వాములకు బీఆర్ఎస్ యువ నేత మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) భిక్ష

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో మైనారిటీ నాయకుడు అడ్డు ఔదార్యం,మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో యువకులు ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని చౌడమ్మ గుట్ట దేవాలయంలో అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని బీఆర్ఎస్ యువ నాయకుడు మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై. రవీందర్ యాదవ్ తో పాటు సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ దేవేందర్ యాదవ్, పిల్లి శేఖర్, చిన్న యాదగిరి, సాదత్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, ముస్లిం యువ నాయకుడు మహమ్మద్ ఎజాజ్ తన మత సామరస్యాన్ని చాటుకుంటూ అయ్యప్ప స్వాములకు భిక్ష పెట్టడం గొప్ప సందేశమని ప్రశంసించారు. కులాలు, మతాలు అనే విభజనలు సమాజానికి హానికరమని, అందరూ ఒక్కటే అనే నినాదం ద్వారా దేశం ముందుకు పోతుందని తెలిపారు.మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) మాట్లాడుతూ, రంజాన్ సమయంలో మిత్రులు ఇఫ్తార్ విందులు ఇస్తారని, అలాగే హిందూ సోదరులకు భిక్షపెట్టడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. మానవత్వం కులమతాలకు మించినది అని, సమానత్వమే సమాజాన్ని ముందుకు నడిపే మార్గమని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన



వలిగొండ డిసెంబర్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని ముద్దాపురం టేకుల సోమవారం గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను మండల ప్రత్యేక అధికారి జగన్నాథరావు ఎంపీడీవో జితేందర్ రెడ్డి పరిశీలించారు

## జర్నలిస్ట్ పై దాడిచేసిన మోహన్ బాబు ను కఠినంగా శిక్షించాలి.టీ.జే.ఎం.యు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య మోహన్ బాబు పై హత్యాయత్న కేసు నమోదు చేయాలిప్రభుత్వం జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నగరంలో టీవీ9 ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుని శిక్షించాలని టీ.జే.ఎం.యు. నాయకులు స్టేట్ జాయింట్ సెక్రటరీ డిమాండ్ చేశారు.మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని,రాష్ట్రంలో రోజురోజుకు పాత్రికేయులకు రక్షణ లేకుండా పోతుందని, సెలబ్రిటీస్ సైతం పాత్రికేయులపై దాడి చేయడంఅత్యంత సోషనీయమన్నారు.దాడులు నిర్వహించి జర్నలిస్టులను భయపెట్టారు. సమాజాభివృద్ధిలో భాగంగా పనిచేస్తున్న పాత్రికేయులపై దాడికి పాల్పడడంవారి హంకారానికి నిదర్శనం అన్నారు.నోటి దురుసుతనంతో వ్యవహరించడం కాకుండా భౌతిక దాడులకు దిగడం క్షమించరా నేరం అన్నారు.ఇటువంటి దాడులు పునరుత్వం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.



## లైఫ్ టైం అచీవ్మెంట్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న బొడ్డు బాబురావు

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

నేలకొండపల్లి డిసెంబర్ 12: రిహాబిలేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ 13వ వార్షికోత్సవం బౌద్ధ స్థూపం నేలకొండపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు బాబురావు చేసిన విద్యా సేవా సామాజిక సేవలను గుర్తించి సొసైటీ వారు లైఫ్ టైం అచీవ్మెంట్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డును సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టుకోలే వెంకటేశ్వరరావు మరియు ఎం ఈ ఓ చలపతిరావు అందజేశారు. అవార్డును అందుకోవటం చాలా సంతోషంగా ఉందని బొడ్డు బాబురావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, అమ్మ ఫౌండేషన్ వారు, రక్షణ సేవ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఎస్ డి ఎల్ రాంబాబు, స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్ హుజూర్నగర్, ఫౌండర్ అండ్ చైర్మన్ భీమపంగు విజయ, మైక్రో ఆర్టిస్ట్, స్టెన్సిల్ ఆర్టిస్ట్ మరియు ప్రపంచ రికార్డు గ్రహీత తమలపాకులు సైదులు, సైకాలజిస్ట్ పత్తిపాటి వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా రిహాబిలేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ 13 వార్షికోత్సవ

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

రిహాబిలేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ వారి 13వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో చేసిన కృషికి గుర్తింపుగా విద్యాసామాజిక కళా రంగం పర్యావరణం మహిళా సాధికారత రంగాలలో కృషి చేసిన వారికి గౌతమ బుద్ధ చక్రవర్తి రాష్ట్రస్థాయి పురస్కారాలు ఫౌండర్ కట్టుకోల వెంకటేశ్వరరావు ఎంఈఓ చలపతిరావు, వెన్నుపూస సీతారాములు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం బౌద్ధ స్తూపం నేలకొండపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమానికి రిహాబిలేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు మరికంటి నరసింహారావు, బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షులు పత్తిపాటి వెంకటేశ్వర్లు, ఉత్తమ విద్యా సేవ మరియు ఉత్తమ సామాజిక సేవ జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, సుష్మా ఆర్టిస్టు, స్టెన్సిల్ ఆర్టిస్ట్ మరియు ప్రపంచ రికార్డు గ్రహీత తమలపాకుల సైదులు, రక్షణ సేవ ఫౌండేషన్, ఫౌండర్ %డ% చైర్మన్ ఎస్ డి ఎల్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్. కృష్ణయ్య గారిని సన్మానించిన షాద్ నగర్ బీసీ సేన నాయకులు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ బీసీ సేన కమిటీ సభ్యులు హైదరాబాద్‌లో ఆర్. కృష్ణయ్య నివాసంలో ఆయనను రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్, షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి నరసింహ చారి, కొందుర్గ్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్, నందిగామ మండల అధ్యక్షులు ఆంజనేయులు (మారుతి) యాదవ్, ఉపాధ్యక్షులు రాఘవేందర్ చారి తదితరులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు కేశమోని రామచందర్ యాదవ్, కుమ్మరి కృష్ణ, రాము చారి, రాకేష్ చాకలి, శ్రీచరణు తేజు ముదిరాజ్, శివ కుమార్, గిరి ఉగ్గి రమేష్ ముదిరాజ్, రాజేష్, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సేన నాయకులు ఆర్. కృష్ణయ్య శుభాకాంక్షలు తెలియజేస్తూ, బీసీ వర్గాల అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఆర్. కృష్ణయ్య తన ప్రసంగంలో బీసీ సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం సాదరంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# తిరుపతి వెంకన్న సేవలో ఎమ్మెల్యే “ వీర్లపల్లి శంకర్

ఏడుకొండల స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అభిమానులు
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో





కలియుగ దైవం ఏడుకొండల స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన అభిమానులు తరించారు. గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి నిజరూప దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, కావలి కృష్ణ, పసుల బుచ్చయ్య, లింగారెడ్డి గూడ అశోక్, అంబటి అంజి యాదవ్, కింది భాయ్ రవికుమార్, దేవగిరి నవీన్, బుడ్డ నరసింహ, నెహ్రూ నాయక్, మంకాల శ్రీశైలం, ఆగిరి శేఖర్, నందిగామ శేఖర్, రాణా ప్రతాప్, రాజు, కిట్టు, శ్రీశైలం, సందీప్, మహేష్, వంశీ, పి.ఎ. శ్రీనివాస్, బుచ్చయ్య, శీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే ప్రోటోకాల్ దర్శనంతో పాటు ఎమ్మెల్యే శంకర్‌ను వెంకన్న సన్నిధిలో సన్మానించారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, “ఏడుకొండల స్వామిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలం” అని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కార్యకర్తలు, అభిమానులతో కలిసి వెంకన్న స్వామి మొక్కుబడి తీర్చుకోవడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు.

# రక్షణ సేవ ఫౌండేషన్ చైర్మన్ ఎస్ డి ఎల్ రాంబాబుకి రిహాబిలేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి అవార్డు

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



రిహాబిలేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ వారి 13వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో చేసిన కృషికి గుర్తింపుగా విద్యాసామాజిక కళా రంగం పర్యావరణం మహిళా సాధికారత రంగాలలో కృషి చేసిన వారికి గౌతమ బుద్ధ చక్రవర్తి రాష్ట్రస్థాయి పురస్కారాలు ఫౌండర్ కట్టుకోల వెంకటేశ్వరరావు ఎంఈఓ చలపతిరావు, వెన్నుపూస సీతారాములు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా రక్షణ సేవ ఫౌండేషన్ ఎస్ డి ఎల్ రాంబాబు కి సమాజంలో తాను చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలును గుర్తించి రిహాబులేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి అవార్డు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం బౌద్ధ స్తూపం నేలకొండపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమానికి. రిహాబిలేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు మరికంటి నరసింహారావు, బి.ఎస్.ఐ జిల్లా అధ్యక్షులు పత్తిపాటి వెంకటేశ్వర్లు, ఉత్తమ విద్యా సేవ మరియు ఉత్తమ సామాజిక సేవ జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, సుష్మా ఆర్టిస్టు, స్టెన్సిల్ ఆర్టిస్ట్ మరియు ప్రపంచ రికార్డు గ్రహీత తమలపాకుల సైదులు, రక్షణ సేవ ఫౌండేషన్, ఫౌండర్ %ಉ% చైర్మన్ ఎస్ డి ఎల్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగపరమైన హక్కుల కోసం రిలే నిరాహార దీక్ష

ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు అమరేందర్ మహారాజ్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 12



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోతున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల అమరేందర్ మహారాజ్ పిలుపునిచ్చారు. అణగారిన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు మౌలిక వసతులు విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి ఐదు గ్యారంటీలను ప్రభుత్వమే అమలు చేయాలని, నిరుపేద ప్రజలకు ప్రభుత్వమే రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించాలనే ప్రధానమైన డిమాండ్లతో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే రిలే నిరాహార దీక్షలను ప్రజలు ప్రజాతంత్ర వాదులు, మేధావులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# బి సి ల రాజ్యాధికార దిశగా ముందుకు సాగుతాం

బి.సి రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ ఓడ్డేపల్లి మనోహర్




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల్ జిల్లా గురువారం బి.సి రాజ్యాధికార సమితి మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఓడ్డేపల్లి మనోహర్ జిల్లా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బి.సి రాజ్యాధికార సమితి యువజన జిల్లా కో-కన్వీనర్ గా పెద్దల్ల.శ్రీకాంత్ ని మరియు చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి గా ఆవిడపు. గణేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బి.సి రాజ్యాధికార సమితి మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి.మనోహర్ మాట్లాడుతూ బి.సి లు రాజ్యాధికారం పొందే దిశగా ఐక్యమత్యము కావాలని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీ లు వేస్తూ రానున్న ఎన్నికల్లో రాజ్యాధికారం పొందడం జరుగుతుందని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బి.సి రాజ్యాధికార జిల్లా యువజన కో-కన్వీనర్ పెద్దల్ల.చంద్రకాంత్ మరియు చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి ఆవిడపు. గణేష్ మాట్లాడుతూ మాపై నమ్మకం, విశ్వాసం ఉంచి మాకు ఈ పదవి భాద్యతలు అప్పగించిన జిల్లా, రాష్ట్ర, జాతీయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బి.సి లు రాజ్యాధికారం సాధించేందుకు మావంతు సహకారం అందిస్తూ బి.సి లందరిని ఐక్యపరచుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల అధ్యక్షుడు వేముల. మల్లేష్,నాయకులు ఆవిడపు, శ్రీనివాస్, బిరుదు. పొశం తో పాటుగా తదితరులు పాల్గొన్నారు

# మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి

ఈనెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్
ప్రజా గొంతుక డిసెంబర్ 12 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండలంలో మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవో నెంబర్ 51 ని తీసుకొచ్చి గ్రామపంచాయతీ కార్మికులతో చేయలేని పనులు చేస్తూ కార్మికులు పిట్టల రాలిపోతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. తక్షణమే జీవో నెంబర్ 51 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో కార్మికులు పాలకులకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించని ఎడల భవిష్యత్ కార్యక్రమం రూపొందించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి వర్గ సభ్యులు దొడ్డ రవి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు చిక్కుల శ్రీను, కారుమంచి సాయి రత్న వర్క్ రుక్మధరావు, వగ్గేల ధారయ్య, గుగులోతు శంకర్, శనగాని శంకర్, వెలకం రాఘవులు, దారవత్ వెంకన్న, కోంద్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా నియమాలు పాటించి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవాలి / బొబ్బిళ్ళ మురళి గురు స్వామి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో కంచరకుంట్ల కాలనీలో శ్రీ వెంకట్ రెడ్డి గురుస్వామి మరియు వారి కుమారుడు కంచరకుంట్ల రామిరెడ్డి స్వామి వారి స్వగృహంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృతాభిషేకము సహస్రనామ స్తోత్రం అయ్యప్ప స్వామి అష్టోత్తరము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాదిమంది అయ్యప్ప భక్తులు భక్తులు పాల్గొన్నారు పూజా కార్యక్రమంలో గురు స్వాములు తూర్పాటి శంకర్ గురు స్వామి కామిశెట్టిభాస్కర్ గురుస్వామి, నామిరెడ్డి ధర్మారెడ్డి స్వామి, మరియు చౌటుప్పల పట్టణ గురు స్వాములు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వినరసింహ గౌడ్, బోయ దేవేందర్, ముగుదాల రమేష్ గౌడ్, గూడూరు జయపాల్ రెడ్డి, పెద్ద గొని రమేష్ గౌడ్, చౌటుప్పల్ పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి బొబ్బిళ్ళమురళి మాట్లాడుతూ అయ్యప్ప భక్తులందరూ ఈ యొక్క దీక్ష కాలంలో గురు స్వాములు చెప్పిన విధంగా దీక్షా నియమాలు పాటించి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవాలని గురుస్వామి దారిలో నడిచి క్రమశిక్షణతో కూడిన భక్తులుగా మేలుగాలని కోరారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

గ్రామ అధ్యక్షులు రామ సందీప్,గ్రామ ప్రధాన కార్యదర్శి గజ్జ చందు ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నాయకులు శంకర్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలో ఉచిత విద్యుత్ అమలు చేసింది. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ జక్కలొద్ది శివారులో గల రామ సురేందర్ నగర్ కాలనీ లో కొండా మురళీదార్ సార్ ఆదేశాల మేరకు ముఖ్య అతిధులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, వాసం వెంకట్ మరియు మరికొందరి సమక్షంలో గ్రామంలో పేద ప్రజలతో వివిధ అభివృద్ధి పనుల మీద చర్చించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖమురళీదార్ మరియు వర్దన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు నాయకత్వం లోనే మీకు అన్ని రకాల అభివృద్ధి పనులు జరుగుతుంది అని ప్రజలతో మాట్లాడరు కొండా మురళి సార్ ఆజ్ఞ ప్రకారం మీరు వేరే వేరే పార్టీలకు పోకుండా అందరు కలసిమెలసి కాంగ్రెస్ పార్టీ లోనే ఉండాలని రాష్టంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుంది అని ఇందిరమ్మ రాజ్యం లోనే మీకు న్యాయం జరుగుతుంది అని అన్నారు ఏ పార్టీ లోకి పోయిన అభివృద్ధి కాదని కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ రెడ్డి,అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలో ఉచిత విద్యుత్ అమలు చేసిందని, విద్యుత్ అధికారులతో మాట్లాడి కరెంటు ఇప్పిస్తామని మునిసిపల్ అధికారులను మాట్లాడాలి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మీకు కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పక్కా అమలు చేస్తుందని రామ సురేందర్ నగర్ లో కాంగ్రెస్ క్యాడర్ పైన చిన్న హాని జరిగిన అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ఎవరైతే గొడవలు సృష్టిస్తున్నారో వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎవ్వరు బయపడకుడదు అని ఇక్కడ నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎప్పుడు పార్టీ తొడుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలొ రామ సురేందర్ నగర్ గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# జ్యోతిబాపూలే బీసీ గురుకులం విద్యార్థుల విజయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్పు మండల స్థాయిలో జ్యోతిబాపూలే బీసీ గురుకులం విద్యార్థులు పాల్గొని 100 మీటర్స్ మరియు 200 మీటర్స్ 400 మీటర్స్ 800 మీటర్స్ పరుగు పందెంలో మరియు కబడ్డీ కోకో మరియు లాంగ్ జంప్ మరియు జావలిన్ త్రో మొదలగు వాటిలో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు విద్యార్థులందరినీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్.సి.ఓ బ్యూలారాణి మేడం ప్రత్యేకంగా అభినందించారు బీసీ గురుకులంలో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రతిభను ముందుండే విధంగా ప్రోత్సహిస్తున్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల బిల్లు పెట్టాలి

సంగిశెట్టి క్రిస్టఫర్‌జేఏసీ.రాష్ట్ర కార్యదర్శి
భువనగిరి డిసెంబర్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈ అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేసి అసెంబ్లీలో బిల్లు పెట్టాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి.క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి ఉద్యమకారుల బంధుగా మారాలని ఆయన అన్నారు ప్రభుత్వం ఇప్పటికీ అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని అలాగే ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు

# యువ నాయకుడు రవిందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి యువ నాయకుడు రవిందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొందుర్గ్ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, కొందుర్గ్ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, ఇతర యువ నాయకులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రం జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న అమీనాబాద్ విద్యార్థిని మన్నెం స్రవంతి

ప్రజా గొంతుక డిసెంబర్ 12 చెన్నారావుపేట




వరంగల్ జిల్లా గణితశాస్త్రం ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లు నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి చెన్నారావుపేట మండలం అమ్మినాబాద్ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని మన్నెం స్రవంతి చెన్నారావుపేట మండలం తరుపున పోటీల్లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం వరంగల్ జిల్లాలోని మామునూరు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గైడ్ టీచర్ రాజు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్ష



ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి

ఈ రోజు కార్యక్రమంలో %ఖిల్లా% మండల అధ్యక్షుడు గంగారాపు స్వామి ఆధ్వర్యంలో జిల్లా కోశాధికారి కొట్టే యేషోబు మహారాజ్ సీనియర్ నాయకులు స్వామి మండల నాయకులు కందుకూరి రఘువీర్ మహారాజ్ కొట్టే బిక్షపతి జక్కుల సాంబరాజు ముదిరాజ్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొనడం జరిగింది



# యువత విద్యార్థులు క్రీడల్లో రాణించాలి బీసీ నాయకులు అల్లెపు శ్యామ్ వేల్పుల అనిల్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్-2024 టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు బిసి సంఘం నాయకులు అన్నారు.గురువారం రోజున సంగెం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ ఎస్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన సి యం కప్ ముగింపు కార్యక్రమంలో ఆటల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిలుగా విచ్చేసిన బిసి బహుజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లేపు శ్యామ్ సుందర్,బిసి సంక్షేమ సంఘం సంగెం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడిదెలా కట్టస్వామీ యాదవ్ మందాటి లక్ష్మారెడ్డి ఏఐసిసి ఎన్రోలార్ శ్రీనివాస్ యాదవ్, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతానికి చెందిన క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగెం గ్రామ మాజీ సర్పంచ్ గుండేటి ఎల్లయ్య,సంగెం మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా,17వ డివిజన్ కాంటెస్టేడ్ కార్పొరేటర్ కడిదెలా రామరావు యాదవ్,సంపత్,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు విక్రమ్,పీ.డి.శ్రీధర్,ముఖర్జీ,రతన్ సింగ్,శ్రీనివాస్,రవీందర్,శిరీష,పద్మ,రాజు,కొమురయ్య,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 12 నల్లబెల్లి



నల్లబెల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చిన్నాల రజిత మల్లేశ్ గార్ల పుత్రిక సంధ్య-రాకేష్ ల వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్,సీనియర్ నాయకులు వల్లే పార్వతలు,చిన్నల శ్రీను,ఈర్ల నాగరాజు,సాంబయ్య చారి,యాదగిరి,యువమోర్చ మండల ఉపాధ్యక్షులు పొడుపుగంటి రాకేష్, నడిగొట్టు ప్రశాంత్,భూక్యా తరుణ్, చిన్నల సాంబయ్య,శ్రావణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తాం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ డిసెంబర్ 12
మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం

ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తామని మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, రామ్ లాల్ అన్నారు. మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ఓల్డ్ ఎస్సీ కాలనీలో గురువారం సింగిల్ ఫేస్ బోర్ మోటార్ ప్రారంభించారు. తాగునీటి ఇబ్బంది ఉన్నందున సమస్యను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తన నిధుల నుండి బోరు మోటర్ వేయించి కాలనీవాసుల తాగునీటి అవసరాలు తీర్చారు. కార్యక్రమంలో పవన్, దిడిగాడి గోపాల్, యాదయ్య, వేణు, వెంకట్ ప్రభు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న 6 గ్యారెంటీ లపై అవగాహన

ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఆరు గ్యారెంటీ ల పై అవగాహన, డాక్యుమెంటరీ పెబ్బేరు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న, ఆరు గ్యారెంటీ లపై అవగాహన కల్పించేందుకు,6 గురి బృందం డాక్యుమెంటరీని చిత్రీకరిస్తోంది. గురువారం పెబ్బేరు పట్టణంలోని అంబేద్కర్ నగర్, కద్రమ్మ గుడి ప్రాంతంలో తీస్తున్న డాక్యుమెంటరీని, కౌన్సిలర్ అక్కమ్మ కెమెరా స్విచ్ ఆఫ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ వై.వి.రమణారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో డాక్యుమెంటరీ కో ఆర్డినేటర్ రామదాస్ నేతృత్వంలో చిత్రీకరణ జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లాలోనూ, ఎమ్మెల్యే మేఘ రెడ్డి సూచనల మేరకు, శ్రీనివాస స్టాండ్ బుచ్చన్న, రంజిత్ కుమార్ల, ఆధ్వర్యంలో 3 రోజులు గా షూటింగ్ చేస్తున్నామని, గురువారం పెబ్బేరు లో కొన్ని సన్నివేశాలను స్థానిక నదులతో తీశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కెమెరామెన్ డ్రాప్ పాల్గొన్నారు.

# యువత స్వయం కృషి తో ఎదగాలి వ్యాపార రంగంలో రాణించాలి




సూర్యాపేట డిఎస్పి రవి ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్12) సూర్యాపేట:

యువత స్వయం కృషి తో ఎదగాలని, వ్యాపారంగంలో రాణించాలని సూర్యాపేట డిఎస్పి రవి అన్నారు. గురువారం నాడు విద్యానగర్ బ్లూసి చౌరస్తా లో సుబ్బమ్మ పికిల్స్ సంప్రదాయ పచ్చళ్లు, పొడులు స్వచ్చమైన నెయ్యి విక్రయాల షోరూం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ కు చెందిన యువకులు సింగపంగ శ్రవణ్, వంటెపాక రవి వర్మలు నల్గొండ పట్టణంలో పికిల్స్ వ్యాపారం ప్రారంభించి, తమ మూడవ బ్రాంచ్ ను సూర్యాపేట లో ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు సింగపంగ శ్రవణ్, వంటెపాక రవి వర్మలు మాట్లాడుతూ తాము 2021 లో నల్గొండ లో సుబ్బమ్మ పికిల్స్, కారంపొడుల మొదటి బ్రాంచ్ ప్రారంభించి, రెండవ బ్రాంచ్ కూడ నల్గొండ లో మరియు తమ మూడవ బ్రాంచ్ సూర్యాపేట విద్యానగర్ నందు ప్రారంభించినట్లు చెప్పారు. తమ వద్ద నాణ్యమైన, రుచిగల రోటి పచ్చళ్లు, నెయ్యి, కారం పొడులు, కొబ్బరి పొడి, చిట్ల పొడి, కరివేపాకు కారం, అప్పడాలు, లభిస్తాయని తెలిపారు. చికెన్, గోంగూర చికెన్, మటన్ గోంగూర మటన్, చేపలు, రొయ్యల పచ్చళ్లు తమ ప్రత్యేకత అన్నారు. తాము వివిధ రకాల కూరగాయలతో తయారు చేసిన పచ్చళ్లను వినియోగదారులకు అందుబాటు ధరలో విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్, పసునూరి దినేష్ బాబు, విజయ కృష్ణ, సందీప్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం బిబిమాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

హనుమకొండ,రాంనగర్ లోని కొండా దంపతుల క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరుసగా రెండో రోజు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ప్రజలు అవసరార్థులు పలుమార్లు అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కొండా మురళీధర్ రావు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు వారికి భరోసానిచ్చారు...

# 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వైద్య రంగానికి రాష్ట్ర సర్కార్ పెద్దపీట యాసంగిలో ప్రతి ఎకరానికి గోదావరి జలాలను అందించే బాధ్యత నాది

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిది



పేదలకు వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, దీని ఫలితంగా పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. లింగాల గణపురం మండల కేంద్రంలోని పి.హెచ్. సి సెంటర్ కు మంజూరైన నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లింగాల గణపూర్ మండల పరిధిలోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అవసరమైనప్పుడు అంబులెన్స్?? సేవలు వినియోగమౌతాయని తెలిపారు నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిష్ణాతులైన వైద్యులను నియమించారని తెలిపారు. ప్రతి పీ హెచ్ సీ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రజలకు కావలసిన మందులు ప్రత్యేకించి మెయిల్, ఫిమేల్ వార్డులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడానికి త్వరలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆస్పత్రికి కేటాయించాలని కోరగా సీఎం రేవంత్ రెడ్డి మంజూరు ఇచ్చారని తెలియజేశారు వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే నియోజకవర్గం లోని పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని త్వరలో మరో 3 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు లింగాల గణపురం మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు యాసంగిలో ప్రతి ఎకరానికి గోదావరి జలాలను అందించే బాధ్యత నాదని ఎమ్మెల్యే అన్నారు అందుకు సంబంధించిన పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు ప్రజలు అంబులెన్స్?? సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ మరియు వైద్య అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# విద్యాభివృద్ధిలో పోటీ పరీక్షలు కీలకం

తహసిల్దార్ రాళ్ళబండి రాంబాబు.. మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్



బయాలజీ ఫోరం ఆధ్వర్యంలో మధిర మండల స్థాయిలో మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ టాలెంట్ టెస్ట్ కు ముఖ్య అతిధిగా విచ్చేసినటువంటి మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి పోటీ పరీక్షల పై అవగాహన పెంచుకోవాలని ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు తదుపరి కళాశాలలో చేరటానికి తప్పనిసరిగా పోటీ పరీక్షలు ఎదుర్కొని సీటు సాధించవలసి వస్తుంది. కావున ఇటువంటి టాలెంట్ టెస్ట్ లను ఉపయోగించుకొని ప్రాక్టీస్ చేసినట్లయితే తదుపరి పోటీ పరీక్షల్లో విజయం సులువుగా సాధించవచ్చు అని తెలిపారు.అనంతరం పోటీ పరీక్షల విజేతలకు తహసిల్దార్ రాళ్లబండి రాంబాబు ఎంఈఓ వై ప్రభాకర్ లు బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా బి జ్ఞానేశ్వరాచారి భట్టాచారి వ్యవహరించగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.బయాలజీ టాలెంట్ టెస్ట్ విజేతల వివరాలుఇంగ్లీష్ మీడియం విభాగం.ప్రథమస్థానం సిహెచ్ సాయి గౌతమ్, టీవిఎంఉన్నత పాఠశాల మధిర ద్వితీయ స్థానం ఎం యశ్వంత్ టివియం ఉన్నత పాఠశాల మధిరతెలుగు మీడియం విభాగం.ప్రథమ స్థానం ఒ సంధ్యారాణి జడ్పీహెచ్ఎస్ మహదేవపురం ద్వితీయ స్థానం డి యశ్వంత్ జడ్పీహెచ్ఎస్ దెందుకూర్.

# బోనకల్ లో ఘనంగా ప్రారంభమైనతబు ఫ్యాషన్స్ మాల్

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//బోనకల్ మంద అశోక్.




స్థానిక మండల కేంద్రంలోని ఖమ్మం బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన తబు ఫ్యాషన్ మాల్ గురువారం ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని తబు ఫ్యాషన్స్ యజమానురాలు షేక్ అప్సాన కు శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా అప్సాన, బీపీ నాయక్ సమక్షంలో మొదటిసారిగా కౌంటర్ బాధ్యతలు స్వీకరించారు. దీంతో అక్కడి ఆవరణం సందడిగా మారింది. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ మహిళల కోసం, చిన్నారుల కోసం సరసమైన ధరలలో వస్త్రాలను అందుబాటులో ఉంచుతూ క్రిస్మస్, నూతన సంవత్సరం,సంక్రాంతి పండుగలకు ఈ ఫ్యాషన్స్ మాల్ ప్రజల అభిమానాన్ని సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రజలకు తబు ఫ్యాషన్స్ మాల్ యాజమాన్యం బీపీ నాయక్ చేతుల మీదుగా పలు బహుమతులను అందజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, నిమ్మల రాజశేఖర్, షేక్ సుభాని, రమేష్ నాయక్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత

వలిగొండ డిసెంబర్ 12
ప్రజా గొంతుక ప్రతినిధి




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 లో భాగంగా వలిగొండ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో వాలీబాల్ కోకో కబడ్డీ పోటీ నిర్వహించారు వలిగొండ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి ఎంఈఓ భాస్కర్ ఎస్సై యుగంధర్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిన్నంబావి నూతన ఎస్సైనీ సన్మానించిన పగిడాల శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ చిన్నంబావి ప్రతినిధి డిసెంబర్ 12:-



చిన్నంబావి మండల నూతన ఎస్ఐ గా యం.జగన్ మోహన్, బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ ఎస్పీ ఆఫీస్ లో విఆర్ గా ఉన్న యం.జగన్ మోహన్, ట్రాన్స్ఫర్ పై చిన్నంబావి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా డా” పగిడాల శ్రీనివాస్, ఏస్ఐ నీ శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం చిన్నంబాయి మండల ప్రజలకు సమాన న్యాయం చేకూర్చాలని అదేవిధంగా మండ లంలోనీ గ్రామాలలో ఎలాంటి దొంగతనాలకు పాల్పడిన వారిని ఇకపై దొంగతనాలు జరగకుండా కాపాడాలని ఆయన మాట్లాడారు శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు.

# కామ్రేడ్ సోమ రాజన్న, అమరవీరుడు కామ్రేడ్ గోనె చేరాలులకు ఘనంగా నివాళులు

శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాగొంతుక) :



మియాపూర్ స్టాలిన్ నగర్ లో ఎంసీపీ ఐ (యూ )గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సోమ రాజన్న, అమరవీరుడు కామ్రేడ్ గోనె చేరాలుల వర్ధంతి సందర్భంగా గురువారం స్టాలిన్ నగర్ లో వారి చిత్రపటాలకు పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ సోమ రాజన్న ఎం సిపిఐ (యు ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్యులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంతో వర్గ స్ఫూర్తితో కష్టజీవుల పక్షాన సమరశీలా పోరాటాల నిర్మించిన కష్టజీవుల కడలితరంగా పీడితపక్షాన రాజి లేని పోరాటాల నిర్మించిన నేత కామ్రేడ్ సోమరాజన్న అని తెలిపారు. కామ్రేడ్ సోమరాజన్న ప్రజలపై ఎలాంటి దోపిడి పీడనాలు సాగకుండా ప్రజాసంఘాల నిర్మాణం చేసి రైతు,గీత, గిరిజన, యువజన, విద్యార్థి మహిళా పోరాటాలకు అండగా నిలిచిన చైతన్య ప్రదాత కామ్రేడ్ సోమరాజన్న, అవినీతి, లంచగొండితనం, అక్రమ డిపాజిట్లు పెట్టిన ప్రజలను పట్టి పీడించే ప్రజా కంఠకులను సింహా స్వప్నము గా నిలిచిన ధీరశాలి గొప్ప పోరాట యోధుడు అని అన్నారు.కార్యక్రమంలోఎంసీపీ ఐ (యు ) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, కమిటీ సభ్యులు పి భాగ్యమ్మ, ఎం రాణి, తుడుం పుష్పలత, స్థానిక సభ్యులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడాలో రూ 59.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను, నేతాజీ నగర్ లో రూ 30.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు,కాలనీ వాసులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు..ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించాలని, కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్,సీనియర్ నాయకులు, కైలాష్ సింగ్ , మాజీ కౌన్సిలర్ ప్రకాశ్ సింగ్, శ్రీకాంత్ రెడ్డి,లోకెందర్ రెడ్డి, సుమన్ ,బబ్లూ సింగ్, విశాల్ సింగ్, శివ రాజ్ సింగ్, సునీల్ సింగ్, అనాయ్ సింగ్ , రవీందర్ సింగ్ జై సింగ్, రాజా సింగ్, శాంకేశ్ సింగ్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ ,భిక్షపతి, నానక్ రామ్ గుడా వాసులు, నేతాజీ నగర్ కాలనీ వాసులు,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు..

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



పాలేరు నియోజకవర్గం రాయి గూడెం గ్రామంలో కాలింగి చంద్రావు - మంగమ్మ గార్ల నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు గారు హాజరై వాణికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బీసీ సంఘం అధ్యక్షుడు బోయిన రేణుకా రావు యువజన కాంగ్రెస్ నాయకుడు నంబూరు నరేష్ పందిటి ప్రభాకర్ గాలం వీరబాబు కాలింగి జగదీష్ బోయిన నరసింహారావు ఊటుకూరు సత్యనారాయణ దేగల ఉపేందర్ రావు కాలింగ్ కృష్ణ పందిటి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# సత్యనారాయణ యాదవ్ కు ఘన నివాళులు

శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాగొంతుక):



సత్యనారాయణ యాదవ్ 25వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆయన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన జ్ఞాపకార్థం మసీదు బండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం , పోచన్నపేట గ్రామంలో యువ నాయకులు మేకల ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి లు శుభాకాంక్షలు తెలియజేశారు. పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్మానించి, కేకు కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నల్ల మహేందర్ ,శ్రీపతి అనిల్, శివరాములు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్లకు ప్రమాద బీమా చేయించిన మాజీ సర్పంచ్

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోనికట్కూరు గ్రామ మాజీ సర్పంచ్ ముసిని సునీత రాజు గౌడ్ గార్ల పది సంవత్సరాల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో ఉన్న పలువురి ఆటో డ్రైవర్లకు, ట్రాక్టర్ డ్రైవర్లకు ఆకస్మిక ప్రమాదాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ వారికి తన వంతు సహకారంగా రూ:10లక్షల ప్రమాద బీమాను తన సొంత ఖర్చులతో చేయించారు ఇందుకు గాను వారందరూ తాజా మాజీ సర్పంచ్ ముసిని సునీత రాజు గౌడ్ గార్ల సహకారానికి అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముషిని శ్రీశైలం గౌడ్ ,మాజీ సర్పంచ్ ముసిని ఎల్లయ్య గౌడ్,ఏనుగుల అశోక్, ఎనుగుల ఎర్ర శ్రీనివాస్,పబ్బాల రాజు, ఏనుగుల ప్రశాంత్, గుడుగుల రాజు, ఏనుగుల శ్రీనివాస్,మరికింది రాజు, ఎనుగుల ప్రవీణ్,బోయిన్ శ్రీకాంత్, రెడ్డి నరేష్, బోయ శ్రీనివాస్, తొడుపునూరి సతీష్, టేకులపల్లి రవి, మేకబొడ్డు లింగం తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని చిన్న రామన్ చర్ల గ్రామ వాస్తవ్యులు గుండా మల్లేశం అకాల మరణ వార్త తెలుసుకున్న పేదల పెన్నిధి, సామాజిక సేవా కార్యకర్త మరియు ఆపద్భాంధవుడు అయిన జంగిటి విద్యానాథ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనై బాధిత కుటుంబాన్ని సందర్శించి, మృతుని కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం చేసి, బాధితుల కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని చెప్పి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ,మంత్రి ఐలుమల్లయ్య, నూనెముంతల బాపుగౌడ్, మంగళంపల్లి శ్రీనివాస్, నర్సింహా చారి,చింతల కరుణాకర్,మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, బచ్చన్నపేట మండల యువజన నాయకుడు కళ్లెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దైవభక్తితో గుడికి విరాళం ఇచ్చిన జంగిటి నరేష్

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోనినారాయణపూర్ గ్రామంలో శ్రీ శివపంచాయతన, శ్రీ సీతరమంజనేయ, నవగ్రహ, ధ్వజ మరియు శిఖర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి నారాయనపూర్ గ్రమానికి చెందిన నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ కుమార్- కళ్యాణి దంపతులు పూజా కార్యక్రమనికి హాజరై 11,116/ రూపాయలు విరాళాలు గుడి భజన మండలి సభ్యులకు అందజేయడం జరిగింది అనంతరం ఆ భగవంతుడి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఉండాలని కోరుకున్నారు, మరియు గుడి నిర్మాణానికి మొదటి నుండి అన్ని తానై సహకరించిన గ్రామ సర్పంచ్ మాసపేట రవీందర్ రెడ్డికి మరియు గుడి పాలక మండలి సభ్యులకు భజన మండలి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జూలపల్లి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేష్





ప్రజా గొంతుక న్యూస్/జూలపల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చే బాదితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, సమస్యలు త్వరితగతిన పరిష్కారించాలి. పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని జూలపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, పెద్దపల్లి డీసీపీ చేతన తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు పరిశీలించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు ,ఏదైనా సమస్యలు ఉన్నాయా తెలుసుకున్నారు .పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఈ ప్రాంతం ఉన్న మావోయిస్టుల, కుటుంబ సభ్యుల వివరాలు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని వివరాలు ఎస్ఐ ను అడిగి తెలుసుకున్నారు. ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా వచ్చిన పోలీసు కానిస్టేబుల్ లను తక్కువ ఫోర్స్ ఉన్న పోలీస్ స్టేషన్ లకు పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లా అండ్ ఆర్డర్, పొలిటికల్ సమస్యలు లేవు, నేరాలు కూడా గతం లో కంటే తగ్గడం జరిగింది అన్నారు.రాబోయే ఎన్నికల సంబందించి ఎస్ఐ, సిబ్బంది గ్రామాలను సందర్శించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది అదేవిదంగా ప్రజల తో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్ట మైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని,స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని , విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ నరేష్ ఉన్నారు.